

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ చేరుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్ నాగన్నసాగర్

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్

కొత్తకోట, అక్టోబర్ 4 : నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొత్తకోట పట్టణానికి చెందిన 8వవార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ చీర్ల నాగన్నసాగర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమ క్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి కౌన్సిలర్ నాగన్నసాగర్ పాదాభి వందనం చేశారు. అనంతరం మునిసిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, జెడ్పీవైస్ చైర్మన్ వామ న్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్,వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, కౌన్సిలర్ ఖాజమైనుద్దీన్, వహీద్, సుభాష్, వసీంలు మంత్రి హరీశ్‌రావు ఫ్యామిలీతో దిగిన ఫొటోను బహూకరించారు.

## 'అండగా ఉంటా.. అధైర్య పడొద్దు '

చిన్నంబావి, అక్టోబర్ 4 : మండలంలోని పెద్దదగడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త శ్రీనివాసాచారి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే సతీమణి బీరం విజయమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధైర్యపడొద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం ఆర్థిక సాయాన్ని అందించారు. అలాగే వెల్టూరు గ్రామంలోని అనారోగ్యం తో మృతి చెందిన ప్రతాపరెడ్డికి పూలమాల వేసి నివాళులర్పించరు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, ఉపసర్పంచ్ చిన్న కొండయ్య, బీఆర్‌ఎస్ మండల నాయకులు శ్రీధర్‌రెడ్డి. ఇంద్రసేనా రెడ్డి, చిన్నారెడ్డి. సుధాకర్‌రెడ్డి, మహిచంద్ర, నాయకులు పాల్గొన్నారు...

## నేటి మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

శ్రీరంగాపూర్, అక్టోబర్ 4 : మండలంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేసేందుకు గురువారం వస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి బుధవారం ప్రకటనలో తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతిని ధులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా, యూత్, రైతు, కమిటీల అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పరికరాల సరఫరాలకు టెండర్ల ఆహ్వానం

వనపర్తి,అక్టోబర్ 4: జిల్లాలోని వ్యవసాయ యంత్ర పరికరాలను ఫాం మేకనైజేషన్ స్కీంలో సర ఫరా చేసేందుకు ప్రముఖ వ్యాపార సంస్థల నుంచి టెండర్లు కోరుతున్నట్లు అదనపు కలెక్టర్ తిరుపతిరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 7 వతేదీ 3 గంటలలోగా టెండర్ షెడ్యూల్ పొందవచ్చునని,అలాగే సీల్డ్ టెండర్లను సాయంత్రంగా 4గంటల వరకు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి ఒక్క టెండర్ షెడ్యూల్ ధర రూ.5 వేలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,వనపర్తి జిల్లా కార్యాలయంలో చెల్లించాలన్నారు. సీల్డ్ టెండర్లు 9 వతేదీ ఉదయం 11గంటలకు అదనపు కలెక్టర్, చైర్మన్లు, జిల్లా కొనుగోలు కమిటీ సమ క్షం, జిల్లా సమీకృత కార్యాలయ భవన సముదాయంలో తీస్తారన్నారు. టెండర్లు స్వీకరించుట, తిరస్కరించుట జిల్లా అదనపు కలెక్టర్, చైర్మన్లు, కొను గోలు కమిటీల ఆదేశాల మేరకు జరుతుతాయని తెలిపారు.

## రేపు బహిరంగ ప్రజావేదిక

ఖిల్లా ఘణ పురం, అక్టోబర్ 4: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో శుక్రవారం బహిరంగ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయ్‌కుమార్ బుధరవారం ప్రకటనలో తెలిపారు. ఉపాధిహామీ పథకం సామా జిక తని ఖీలో భాగంగా ఈ బహిరంగ ప్రజావేదికను నిర్వహిస్తున్నామని, ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవు తుందని తెలిపారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

## నేడు వయో వృద్ధులకు వైద్యశిబిరం

వనపర్తి,అక్టోబర్ 4: కలెక్ట రేట్‌లో గురువారం ఉదయం 11గంటలకు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు బుధవారం ప్రకటనలో తెలిపారు. 60ఏండ్లు పైబడిన వయోవృద్ధులు, వయోవృద్ధుల సంఘాల నాయకులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నెరవేరనున్న పేదోడి సొంతింటి కల

- నేడు డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ
- 140 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేయనున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, అక్టోబర్ 4 : పెబ్బేరు పట్టణంలో సొంత గూడు లేని పేదల కల నెరవేరనున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం కింద నిర్మించిన ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను గురువారం వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి లబ్ధిదారులకు అంద జేయనున్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉదయం 11గంటలకు జరిగే ఈ కార్య క్రమంలో ఇప్పటికే ఎంపికైన 140మందికి పత్రాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కొత్తకోట రోడ్డులో జాతీయరహదారి పక్కన జీ ప్లస్ టూ మాడల్‌లో నిర్మించిన ఒక్కో ఇంటికి రూ. 5లక్షలకు పైగా వెచ్చించారు. పారదర్శకంగా నిర్వహించిన లక్కీడి ప్‌లో ఎంపికైన లబ్ధిదారులకు వీటిని స్వాధీన పరచనున్నారు.

### మంత్రి పర్యటన వివరాలు

మంత్రి నిరంజన్‌రెడ్డి పెబ్బేరు మండలంలో విస్తృతంగా పర్య టించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. వాటి వివరాలు.. వై.శాఖా పురంలో ఆరోగ్య ఉప కేంద్రం, పాఠశాల కాంపౌండ్ ప్రహరీని ప్రారంభించి, తోమాలపల్లె రో డ్డుకు శంకుస్థాపన చేస్తారు. రామమ్మపేటలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, యాదవ భవనానికి, రాంపురం రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం 44వనెంబరు జాతీయరహదారి నుంచి మత్స్య కళాశాల మీదుగా కంచిరావుపల్లి తండా రోడ్డుకు, పెబ్బేరు నుంచి యాపర్ల రోడ్డుకు శంకుస్థాపన, పెబ్బేరు ఎంపీడీవో కార్యాలయంలో స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తారు. బున్యాదిపురం నుంచి జానంపేట రోడ్డుకు, సూగూరు నుంచి మునగమాన్‌దిన్నె రోడ్డుకు, సూగూరులో అంగన్‌వాడీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేయనున్నారు. కొత్త సూ గూరులో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను, తిప్పాయిపల్లిలో యాదవ, ఎస్సీ కమ్యూనిటీ హాళ్లను ప్రారంభిస్తారు. గుమ్మడం గ్రామంలో వంద మంది లబ్ధిదారులకు డబుల్‌బెడ్రూం ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తారు. యాపర్లలో వాల్మీకి భవనాన్ని ప్రారంభించి, గ్రామపంచాయతీ, ఆరోగ్య ఉప కేంద్రం, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపనలు నిర్వహిస్తారు. అయ్యవారిపల్లెలో ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసి, యాదవ, ముదిరాజ్ కమ్యూనిటీ హాళ్లకు భూమిపూజ నిర్వహిస్తారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులు కోరారు.



పెబ్బేరులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు

# క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి

- రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి

పెద్దమందడి, అక్టోబర్ 4 : రాష్ట్ర ప్రభుత్వం యువతను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామ పంచాయతీకి తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసిందని వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీలకు మంజూరైన ఆటవస్తువులను, బతుకమ్మ పళడుగ సందర్భంగా ఆడపడుచులకు కానుకగా వచ్చిన బతుకమ్మ చీరలను బుధవారం వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం విద్యార్థులు, యువకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామ పంచాయతీకి 24రకాల ఆట వస్తువులు అందజేస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరలను అందజేస్తుందని, 18 ఏండ్లు నిండిన మహిళలకు వారికి ఈ బతుకమ్మ చీరలు మహిళా సంఘాల ద్వారా అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రఘుప్రసాద్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్, తాసీల్దార్ కిషన్, ఎంపీడీవో అఫ్జల్ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు



క్రీడా వస్తువులను పంపిణీ చేస్తున్న రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి

# మక్తల్ సభకు తరలిన నాయకులు



ఆత్మకూరు నుంచి సభకు బయలుదేరుతున్న యువకులు



మక్తల్ బహిరంగసభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

ఆత్మ కూరు, అక్టోబర్ 4 : మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రి హరీ శ్‌రావు నిర్వహిస్తున్న సభకు మండలం నుంచి పెద్దసం ఖ్యలో నాయకులు తరలివె ళ్లారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ నేతృత్వంలో ప్రతి గ్రామం నుంచి 60 నుంచి 100మంది వరకు బయలుదేరారు. ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్, ప్రజాప్రతినిధుల నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు, శ్రేణు లు తర లివెళ్లారు. రవికుమార్‌యాదవ్ అన్ని వాహనాలను పర్యవేక్షించి అందరికీ అల్పాహారం, భోజనం ఏర్పాటు చేశారు. మండలం నుంచి 20స్కూల్ బస్సు లు, 30స్కూల్ బస్సుల్లో వెయ్యి మంది సభకు వెళ్లినట్లు రవికుమార్‌యాదవ్ తెలిపారు. హరీశ్‌రావు సభ పార్టీశ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపినట్లు తెలిపారు.

### అమరచింత మండలం నుంచి..

అమరచింత, అక్టోబర్ 4 : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు నిర్వహించే ప్రగతి నివేదన సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్దఎత్తున బుధవారం తర లివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్ , సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగసభకు తరలివె ళ్లారు.

## తుది జాబితా ప్రచురణ

వనపర్తి,అక్టోబర్ 4: నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సెప్టెంబర్ 19 వతేదీ నాటికి వచ్చిన కొత్త ఓటరు నమోదు, తొలగింపులు, మార్పులకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి ఆన్‌లైన్‌లో పొందుపర్చినట్లు ఆర్డీవో పద్మావతి బుధవారం ప్రకటనలో తెలిపారు. తుది ఓటర్ల జాబితాను ఆయా తాసీల్దార్ కార్యాలయాల్లో నోటీస్ బోర్డుపై ప్రచురించినట్లు తెలిపారు.

## బండపల్లిలో ఈజీఎస్‌పై గ్రామసభ

పాన్‌గల్, అక్టోబర్ 4 : మండలంలోని బండపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పలుఅభివృద్ధి పనులపై బుధవారం సర్పంచ్ రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈజీఎస్ ఖర్చులపై సామా జిక తనిఖీ చేపట్టారు. 2022 జనవరి నుంచి 2023 మార్చి వరకు గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించిన కూలీల డబ్బులు చెల్లిం పులు, ఇతర ఖర్చులపై బీఆర్‌పీ సత్యనారాయణ, ఈసీ అంజన్‌రెడ్డి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ సిబ్బంది ఇష్టానుసారంగా కూలీలకు సంబంధించిన మొత్తం 376రోజుల కూలీ డబ్బులు రూ.66,586 ఈజీఎస్ పనులు చేయని 6మందికి చెందిన ఖాతాలో జమచే శారని తనిఖీ బృందం, గ్రామసభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లనున్నట్లు తనిఖీ సభ్యులుసత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ప్రేమ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగమణి, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని బండపల్లి గ్రామంలో ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఈజీఎస్ పనులపై గ్రామసభ నిర్వహించారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

పాన్‌గల్,అక్టోబర్ 4 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై గురువారం ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి బుధ వారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఈజీఎస్ పనుల్లో చేసిన ఖర్చులపై సామాజిక బృందం సభ్యులతో ప్రజావేదికలో చర్చిస్తారని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

## గొర్రెలకాపరులకు దాణా పంపిణీ

పాన్‌గల్,అక్టోబర్ 4 : మండలకేంద్రంలోని పశువైద్యకేంద్రంలో గొ ర్రెలు పెంపకందార్లకు బుధవారం వెటర్నరీ డాక్టర్ శ్యామ్ పశువుల దాణా పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మొత్తం 35మంది పెంపకందార్లకు ఒక్కొక్కరికి క్వింటా చొప్పున 35క్వింటాళ్ల దాణా పంపిణీ చేశామని, గొర్రెల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గొర్రెల కాపరులు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలి

వీపనగండ్ల, అక్టోబర్4: ఎంపీవో(మండల పంచాయతీ అధికారి) బద్రీనాయక్ హత్య దారుణమైన చర్యగా మండల సర్పంచులు నర్సింహారెడ్డి, మౌలాలీ, రఘునాథ్‌రెడ్డి, విజయ్ కుమార్, రవీందర్‌రెడ్డి, రామేశ్వర్‌రావు, నారాయణ అభిప్రాయపడ్డారు. బుధవారం వనపర్తి సమీపంలో పట్టప గలు హత్యకు గురి చేసిన దుండగలను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సంబంధిత అధికారులను వారు కోరారు.